ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21.12.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రెండు రోజుల కువైట్ పర్యటనకు కోసం ప్రధానమంత్రి నరేంద్రమోది ఈ రోజు బయల్దేరి వెళ్ళారు.
2. శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ తిరిగి వెళ్లారు.
3. **3.** రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈరోజు నుంచి జరగనున్న 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించనున్నారు.
4. **4.** ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ప్రపంచ ధ్యాన దినాన్ని ప్రజలు పాటిస్తున్నారు.

## PM- KUWAIT DEPARTURE

రెండు రోజుల కువైట్ పర్యటనకుగాను ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఈ ఉదయం బయల్దేరి వెళ్ళారు. కువైట్ అమీర్, షేక్ మీషాల్ అల్ అహ్మద్ అల్ జబర్ అల్ సబాహ్ ఆహ్వానం మేరకు మోది కువైట్ లో పర్యటించనున్నారు. గత 43 ఏళ్ళలో భారత ప్రధాన మంత్రి కువైట్ లో పర్యటించడం ఇదే మొదటిసారి. కువైట్ తో ఉన్న చారిత్రక సంబంధాన్ని భారత్ గౌరవిస్తుందని నరేంద్ర మోది కువైట్ బయల్దేరి వెళ్ళే ముందు అన్నారు. వాణిజ్యం, ఇంధన రంగాల్లో ఇరు దేశాల మధ్య ఇప్పటికే బలమైన సంబంధాలున్నాయని, దీంతో పాటు పశ్చిమాసియాలో శాంతి భద్రతలు, సుస్థిరత, సౌభ్రాతృత్వం నెలకొల్పే దిశగా రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. కువైట్ యువరాజుతో సమావేశమయ్యేందుకు తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. పశ్చిమాసియా ప్రజలకు లబ్ధి చేకూర్చేలా భవిష్యత్ భాగస్వామ్యంపై ఒక ప్రణాళిక రూపొందించే దిశగా... ఈ సమావేశంలో చర్చలు జరిపే అవకాశం

లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న కువైట్ లోని భారతీయులను కలిసేందుకు కూడా తాను ఎంతో ఉత్సకత చూపిస్తున్నట్లు మోది అన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న తొలి క్రీడా కార్యక్రమమైన అరేబియన్ గల్ఫ్ కప్ ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించినందుకు కువైట్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

NSD

**రాష్ట్రపతి:**

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వారం రోజుల శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ ఉదయం తిరిగి ఢిల్లీకి వెళ్లా రు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి తిరుగు ప్రయాణం అయ్యారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, రాష్ట్ర మహిళాభివృద్ధి శాఖామంత్రి D అనసూయా సీతక్క రాష్ట్రపతికి సాదరంగా వీడ్కోలు పలికారు. పలువురు ప్రజా ప్రతినిధులు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , DGP Dr. జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. కాగా వారం రోజుల శీతాకాల విడిదిలో , రాష్ట్రపతి సికింద్రాబాద్ లోని ప్రతిష్టాత్మక డిఫెన్స్ మానేజ్ మెంట్ కళాశాలకి ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు. రాష్ట్రపతి నిలయంలో సాధారణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన పలు సదుపాయాలకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేశారు. ఏటా శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో కొద్ది రోజులు గడిపి వెళ్తారు.

-----------MSL

**GST MEETING-JAISALMER**

రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈరోజు 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో వస్తు సేవల పన్నుకు సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. గోవా , హర్యానా, జమ్మూ కాశ్మీర్, మేఘాలయ, ఒడిశా ముఖ్యమంత్రులు , అరుణాచల్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్,

తెలంగాణ రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు , పలు రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. కాగా, ఈ సందర్భంగా ఫుడ్ డెలివరీ సేవలు, ఆరోగ్య బీమా , అలాగే GST స్లాబ్‌లు, రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించిన మార్పులు, తదితర అంశాలను GST కౌన్సిల్ పరిశీలిస్తుందని భావిస్తున్నారు. జీవిత , ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ రేట్లను తగ్గించడంపై కౌన్సిల్ చర్చించే అవకాశం ఉంది.

**NSD**

**AMIT SHAH NEC:**

త్రిపుర రాజధాని అగర్తాలో ఈరోజు ఈశాన్య ప్రాంత మండలి NEC 72వ సర్వసభ్య సమావేశానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుఖంతా మజుందార్, ఈశాన్య ప్రాంత రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు పాల్గొంటున్నారు. కాగా, నిన్న ముందస్తు సర్వసభ్య సాంకేతిక సమావేశంలో NEC సమావేశం ప్రారంభమైంది. నిన్న సాయంత్రం అగర్తలా చేరుకున్న జ్యోతిరాదిత్య సింధియా విలేకరులతో మాట్లాడుతూ... ఈశాన్య ప్రాంతాల సత్వర అభివృద్ధికి NEC సమావేశం పునాది వేస్తుందని అన్నారు.

**NSD**

**WORLD MEDITATION DAY**

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ప్రపంచ ధ్యాన దినాన్ని ప్రజలు పాటిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో సౌభ్రాతృత్వం, బుద్ధిపూర్వకతను పెంపొందించే లక్ష్యంతో ఈ దినాన్ని జరుపుకుంటున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళన, హింస, అరాచకం వంటి సమస్యలను పరిష్కరించడంలో ధ్యానం పాత్ర ఎంతగానో ఉందని తెలియజెప్పడమే ఈ ధాన్య దిన ప్రధాన ఉద్దేశం. డిసెంబర్ 21ని ధ్యాన దినంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి సార్వత్రిక సభ ఇటీవలే,

భారత్ సహకారంతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పూర్వ కాలం నుంచి శారీరక, మానసిక ఆరోగ్యాలకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్న ధ్యానాన్ని ప్రపంచమంతా అవలంబించేందుకు ఈ చారిత్రక ఘట్టం నాంది పలుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితికి భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమతి ప్రధాన కేంద్రంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**NSD**

**WORLD MEDITATION DAY**

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సాయంత్రం 5 గంటలకు ప్రపంచ తొలి ధ్యాన దినోత్సవాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధికారికంగా నిర్వహిస్తోంది. రామచంద్ర మిషన్ అధ్యక్షుడలు కమ్లేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

PN

**రైతు భరోసా:**

వచ్చే నెల సంక్రాంతికి రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. సంక్రాంతి నాటికి రైతులకు రైతు భరోసా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శాసనసభకు చెప్పారు. రైతు భరోసా పై శాసనసభ ఈ ఉదయం స్వల్ప వ్యవధి చర్చను చేపట్టటంతో ఈ విషయమై మంత్రి ఒక ప్రకటన చే శారు. రా ష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు రైతు భరోసా పథకం కింద 12 సీజన్లలో 80 వేల కోట్ల రూపాయిలకు పైగా ఖర్చు చేయగా, ఇందులో 7 వేల 6 వందల కోట్ల రూపాయిల కు పైగా గత ఏడాది తమ ప్రభుత్వం వచ్చాక చెల్లించినట్లు మంత్రి వివరించారు. కాగా , దాదాపు 21 వేల 3 వందల కోట్ల రూపాయిలు సాగు యేతర భూములకు ఇంత వరకు రైతు భరోసా నిధులు అందజేసినట్లు చెప్పారు. రైతు భరోసా అమలు విధి విధానాలను ఖచ్చితంగా నిర్ణయించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఇప్పటికే విస్తృత

చర్చలు నిర్వహించిందనీ చెప్పారు. శాసన సభ్యులు కూడా రైతు భరోసా వీధి విధానాలపై నిర్మాణాత్మక సూచనలు చేయాలని కూడా మంత్రి కోరారు.

---MSL

**SQUASH - WESTERN INDIA**

ముంబయిలో జరుగుతున్న వెస్టన్ ఇండియా స్లామ్ స్క్వాష్ పోటీల్లో పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్స్ లో భారత ఆటగాడు వీర్ చోత్రాన్ని, మలేషియా క్రీడాకారుడు అమీషెన్ రాజ్ చందారన్ తో ఈ సాయంత్రం తలపడతాడు. ఆరో సీడ్ ఆటగాడైన వీర్ నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్స్ లో ఈజిప్ట్ కి చెందిన యాసిన్ షోహ్దీని ఓడించాడు. మహిళల సింగిల్స్ విభాగంలో రెండుసార్లు ఛాంపియన్ అయిన భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్, టాప్ సీడ్ ఆకాంక్ష సాలుంఖే సెమీ ఫైనల్స్ లోకి ప్రవేశించారు.

**NSD**

**PM- RANN UTSAV**

గుజరాత్ కచ్ ప్రాంతంలోని ధోర్డోలో జరుగుతున్న రాన్ ఉత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోది కొనియాడారు.ఈ ఉత్సవం కచ్ సంప్రదాయానికి, సంస్కృతికి, వారసత్వానికి ప్రతీక అని ఆయన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ ఉత్సవంలోని అత్యద్భుతమైన కళఖండాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులకు మరిచిపోలేని అనుభూతినిస్తాయని మోది వ్యాఖ్యానించారు.

**NSD**

**JAIPIR- ACCIDENT**

జైపూర్ లో జరిగిన గ్యాస్ ట్యాంకర్ ప్రమాదంలో మృతుల సంఖ్య 14 కు చేరింది. గాయపడ్డ 27 మంది స్థానిక SMS ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఒక సంయుక్త దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసినట్లు జైపూర్ జిల్లా కలెక్టర్ తెలిపారు. జైపూర్ అజ్మేర్ రహదారిపై

భన్ క్రోతా ప్రాంతంలో నిన్న ఒక LPG ట్యాంకర్ పేలి పోవడంతో 40 వాహనాలు దగ్ధమయ్యాయి. రహదారి పక్కనే ఉన్న పైప్ ఫ్యాక్టరీ కూడా మంటల్లో చిక్కుకుంది.

**NSD**

**IMD- COLDWAVE**

వచ్చే ఐదు రోజుల వరకు జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లలో తీవ్రమైన శీతల పరిస్థితులు నెలకొంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో సోమవారం వరకు ఇదే పరిస్థతి ఉంటుందని ఆ శాఖ పేర్కొంది. మరో రెండు రోజుల వరకు ఢిల్లీ-NCR ప్రాంతంలో సాయంత్రం, రాత్రి వేళల్లో పొగ మంచు అలుముకుంటుందని తెలియజేసింది.

**NSD**

**PKM DP-I 21.12.2024**

**PM- KUWAIT DEPARTURE**

Prime Minister Narendra Modi has embarked for a two-day visit to Kuwait this morning. He is visiting Kuwait on invitation of Sheikh Meshal Al-Ahmad Al-Jaber Al-Sabah, the Amir of the State of Kuwait. This is the first visit of an Indian Prime Minister to Kuwait in 43 years. In his departure statement, the Prime Minister said that India deeply values the historical connection with Kuwait that has been nurtured over generations. He added that both nations are not just strong trade and energy partners, but also have shared interest in peace, security, stability and prosperity in the West Asia region. Mr. Modi said that he looks forward to his meetings with the Crown Prince of Kuwait. It would be an opportunity to chalk out a roadmap for a futuristic partnership for the benefit of our people and the region. The Prime Minister said that he is eagerly looking forward to meeting the Indian diaspora in Kuwait who have immensely contributed to strengthening the bonds of friendship between the two nations. Prime Minister Modi has expressed gratitude to the leadership of Kuwait for the special gesture of inviting him to the inauguration ceremony of the Arabian Gulf Cup, a premier sporting event in the Gulf region. Mr. Modi said that he looks forward to being a part of this celebration of athletic excellence and

regional unity. The Prime Minister also expressed confidence that this visit will further strengthen and reinforce the special ties and bonds of friendship between the people of India and Kuwait.

**<><>RAHISUDDIEN/0949**

**PKM DP-II 21.12.2024**

**WORLD MEDITATION DAY**

First-ever World Meditation Day is being observed today, marking a global initiative to promote well-being, peace and mindfulness across nations. The day highlights the practice's universal potential to address contemporary global challenges, including stress, violence, and societal discord. Recently the United Nations General Assembly unanimously adopted a resolution, co-sponsored by India, to designate 21st of December as World Meditation Day. This historic event marks the beginning of an annual global celebration of this age-old practice, revered for its benefits to both physical and mental health, and overall well-being.

To commemorate the occasion, Permanent Mission of India to the United Nations organised an event at the United Nations headquarters in New York today. It was hosted by Permanent Representative of India to the United Nations, Parvathaneni Harish. The event featured a live, global meditation session guided by renowned spiritual leader Gurudev Sri Sri Ravi Shankar. The theme of the event was "Meditation for Global Peace and Harmony. Lakhs of people participated in the session, which also commemorated the Winter Solstice, a moment of renewal and introspection. The initiative aimed to promote meditation as a way to enhance mental well-being and global peace. President of the 79th session of the United Nations General Assembly, and former Prime Minister of Cameroon Philemon Yang and Under-Secretary-General for Operational Support, Atul Khare also attended the event.

<><><>**SWATI/NET/0959**

**SWATI::AARTI MP-I 21.12.2024**

**GST MEETING-JAISALMER**

Union Finance Minister Nirmala Sitharaman will chair the 55th GST Council meeting at Jaisalmer in Rajasthan today. The discussions at the meeting will focus on key issues related to goods and services tax. Chief Ministers of Goa, Haryana, Jammu and Kashmir, Meghalaya and Odisha,

Deputy Chief Ministers of Arunachal Pradesh, Bihar, Madhya Pradesh, Rajasthan and Telangana and Finance Ministers of several States and Union Territories will take part in the meeting. Our correspondent reports all preparations are in place for the meeting:

**V/C- JITENDRA**

***The GST council is expected to deliberate taxability issues concerning food delivery services and health insurance, as well as potential changes to GST slabs and rate rationalisation. The Council is expected to discuss reducing the GST rates on life and health insurance premiums. The council is also likely to hold discussion on the issue of raising tax rates on high-end wrist watches, shoes and apparel. Besides, the council may deliberate on bringing aviation turbine fuel under GST . The Finance Minister will hold a press conference regarding the decisions of the GST Council following the conclusion of the meeting. The GST Council meeting is being held in Jaisalmer, famously known as the Golden City, for the first time. The entire city has been beautifully decorated for the event. Jitendra Dwivedi, Akashwani News, Jaipur. <><><>***

**JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0545 HRS**

**SWATI MP-I 21.12.2024**

**SHAH-NEC PLENARY SESSION**

Union Home Minister Amit Shah will chair the 72nd plenary meeting of the North East Council (NEC) at Agartala in Tripura today. The plenary session will also be attended Union Minister for Development of North Eastern Region, Jyotiraditya Scindia, along with Union Minister of State for Development of North Eastern Region Dr. Sukanta Majumdar. Governors and Chief Ministers from all North Eastern States will be present at the meeting. The NEC meeting began yesterday with the opening of a pre-plenary technical session. Upon arriving in Agartala last evening, Mr. Jyotiraditya Scindia told reporters that the NEC meeting will lay a new foundation for the rapid growth of the North East region. He emphasized that, in the near future, the region will experience fast-paced development, a vision set by Prime Minister Narendra Modi. The Minister explained that

the plenary session will focus on the NEC's activities over the past year and address the aspirations of the states in the region. He also mentioned that the Union Home Minister would chair a banking summit aimed at revitalizing the economy in the North East. The summit will see the participation of the heads of all government undertakings and private banks. Additionally, a thorough analysis will be conducted on the record number of bank branches in the region.

**CB/KUNAL SHINDE/AGARTALA/0522**

**PKM DP-I 21.12.2024**

**PM- RANN UTSAV**

Prime Minister Narendra Modi has lauded the Rann Utsav is being organised at Dhordo in Kutch, Gujarat. In a social media post, the Prime Minister emphasized that this festival is a symbol of the tradition, Culture and heritage of Kutch, which captivate everyone. He added that the festival provides an unforgettable lifetime experience to visitors, through its wonderful craft market, cultural programs and food tradition. The Prime Minister urged people to definitely visit Rann Utsav once in a lifetime with family.

**<><>RAHISUDDIEN/1041**

**PKM: JAIRAJ DP-I 21.12.2024**

**JAIPIR- ACCIDENT**

The death toll in the Jaipur gas tanker accident has risen to 14, while 27 injured persons are being treated at the SMS hospital, out of those some are critical. Superintendent of the SMS hospital Dr Sushil Bhati told that six injured are currently on ventilators. District Collector of Jaipur, Jitendra Kumar Soni has formed a Joint Investigation Committee to investigate the incident. This committee will investigate all aspects of the incident and submit its report. The incident took place yesterday morning on the Jaipur-Ajmer highway in Bhankrota area. Police Commissioner of Jaipur Biju George Joseph said that 40 vehicles were destroyed in the explosion and fire in the LPG tanker. A pipe factory on the side of the highway also burned down. Rescue operations had to face a lot of trouble due to the gas spreading after the explosion. After the incident, as a precaution, power supply remained suspended in the entire area throughout the da

**JITENDRA DWIVEDI/RAJASTHAN/MAIL/0953 HRS.**

**SWATI::AARTI MP-I 21.12.2024**

**IMD- COLDWAVE**

The India Meteorological Department (IMD) has forecast severe cold wave conditions over Jammu-Kashmir and Himachal Pradesh during the next five days. The IMD said that these conditions will also prevail over Punjab and Rajasthan till Monday. The weather agency has forecast dense fog conditions during late night and early morning hours in isolated pockets of Himachal Pradesh, East Rajasthan and Jharkhand till tomorrow. The Weather agency said, in Delhi-NCR, smog and shallow fog is likely during evening and night hours for the next two days. A rise in minimum temperatures by 2 to 3 degrees Celsius over Central India is likely during the next 4 days. Meanwhile, Delhi-NCR region witnessed a thin layer of fog this morning.

**<><>RAHISUDDIEN/0715**

**PKM MP-II 21.12.2024**

**SQUASH - WESTERN INDIA**

In Squash, India's Veer Chotrani will take on Ameeshenraj Chandaran of Malaysia in the Men's singles Semifinals of the Western India Slam in Mumbai this evening. Veer, seeded sixth, defeated Yassin Shohdy of Egypt, 11-6, 11-2, 11-5, in the quarterfinal yesterday. In women's singles, two-time champion, India's Anahat Singh, and the top seed Akanksha Salunkhe have also entered the semifinals. Anahat defeated compatriot Anjali Semwal, seeded eighth, 11-3, 11-7, 11-7 in the quarterfinal. Akanksha progressed to the last four, by defeating Sze Wing Wai of Hong Kong, 11-5, 11-4, 11-3. Anahat will next take on Nour Khafagy of Egypt, while Akanksha will lock horns with another Egyptian, Jana Swaify in the semifinals this evening.

**<><><> VISHNU/NET/1134 HRS**